# సింగిల్ పేజీ కథలు

## ఏం కాదు!

కాలం మారిపోతోంది. మామూలుగా కాదు, గంటకు వేల మైళ్ల వేగంతో... ఆ వేగంతో సమానంగా మనిషి ప్రయాణం సాగినంతకాలం ఫరవాలేదు. కానీ ఒక వయసు వచ్చేసరికి కొద్దిగా అలుపొస్తుంది. ఓ క్షణం ఆగిపోతాం. అంతే ఇక కాలం మనకి అందదు. లోకం తీరుకీ మన మనః ప్రవృత్తికీ బొత్తిగా లంకె కుదరదు. సరిగ్గా అలాంటి పరిస్థితుల్లో ఉన్న చాలామందిలో నేనూ ఒకణ్ణి.

* * *

"గంగా!"

"ఆఫీసులో ఏంటా ఆడపిలుపు?"

"సారీరా...అలవాటయిపోయింది."

"అదుగో మళ్లీ...ఇక్కడ నేన్నీకు సుపీరియర్‌నే బాబూ! కాస్తన్నా మర్యాదియ్యి?"

"పోవోయ్! ఇన్నాళ్లూ లేనిది ఇప్పుడేంటి కొత్తగా? ఆఫీస రయ్యావనా? ఇంకో ఏడాది పోతే నేనూ అవుతాను. అయినా ఇక్కడ మన సంగతి తెలియని వాళ్లెవరున్నారు?"

వద్దన్నా ఆ ధోరణి ఆగడం లేదు. ఓ పక్కని సెక్షన్‌లోని వాళ్లంతా ముసిముసి నవ్వులు నవ్వుతూ మావేపే చూస్తుంటే నాకు చెడ్డ చిరాకేస్తోంది. సరే ఇంకా సాగదియ్యడం దేనికని అప్పటికి ఊరుకున్నా.

అయినా సుజాత ఎప్పుడూ ఇంతే. నన్నాట పట్టించడం దానికో సరదా. మా మావయ్యగారి కూతురు. నా కంటే ఏడాది పెద్దది. పైగా ఇద్దరం ఒక దగ్గరే పెరిగాం. అందులోనూ ఒకే క్లాసులో చదివాం.

అసలప్పట్నుంచీ ఉంది దీనికీ అలవాటు.

చదువైపోయాక మా పెదనాన్నగారబ్బాయిని చేసుకుంది. హైదరాబాద్‌లో కాపురం పెట్టారు వాళ్లిద్దరూ. ఆ తర్వాత ఇదిగో ఈ ఉద్యోగం సంపాదించింది.

మొన్నటిదాకా సొంతూళ్లో హాయిగా ఉన్నవాణ్ణి కాస్తా నన్నిక్కడికి ట్రాన్స్‌ఫర్ చేశారు మా డిపార్టుమెంటు వాళ్లు. ఇప్పుడు సుజాతా నేనూ ఒకే సెక్షన్‌లో పనిచేస్తున్నాం. కాకపోతే నేను సెక్షనాఫీసర్‌నయ్యాను. తను ఇంకా యు.డి.సి.గానే ఉండిపోయింది.

"రోజూ ఈ బస్సుల్లో అవస్థలు పడేబదులు చక్కగా ఓ బండి కొనుక్కోడదురా?"

"వద్దే బాబూ! ఈ ఊళ్లో ట్రాఫిక్ చూస్తే నాకు చచ్చే భయం. నడవాలంటేనే ప్రాణాలు పీచుపీచుమంటున్నాయి. ఇంకా బళ్లెక్కడ?"

"ఛ! ఆడపిల్లలాగా అస్తమానం భయం భయం అనకు. మీ అన్నయ్యని చూసి నేర్చుకో. ఆయన రిటైరవ్వకపోతే హాయిగా ఈపాటికి ఇంట్లో ఉండేదాన్ని"

"అందుకని నీ కోసం నన్నిప్పుడు డ్రైవర్ అవతారం ఎత్తమంటావా?"

పబ్లిక్‌గార్డెన్స్ మధ్య నుంచి నడిచివస్తున్నాం.

మా ముందు ఎవరో ఇద్దరు ఒకళ్లపై ఒకళ్లు వాలిపోయి, కులాసాగా కబుర్లు చెప్పుకుంటూన్నారు. ముందు చూసి ఎవరో కుర్రాళ్లిద్దరు అనుకున్నా. కాదు ఓ కుర్రది, కుర్రాడు.

"ఛీ! ఏమిటీ వాలకం పబ్లిక్ ప్లేస్‌లో" అనుకున్నా. ఆ మాటే పైకి అనేశా కూడా.

"ఊరుకో. ఎవరిష్టం వాళ్లది" అంది మా సుజాత.

నాకు మాత్రం చికాకుగానే అనిపించింది.

"ఎన్నైనా చెప్పవే. మన రోజులే మెరుగు. ఆ మాటకొస్తే మన కన్నా ముందువాళ్లు మనకన్నా మెరుగు" అనేసి చకచకా రోడ్డుమీది కొచ్చేశాను.

ఇంటికి చేరేసరికి ఎనిమిది గంటలవుతోంది.

అబ్బాయి పి.జి.ఎగ్జామినేషన్స్ ప్రిపరేషన్‌లో భాగంగా సోఫాలో పడుకుని ఓ కాలు గోడకి తన్నిపెట్టి, ఏదో మేగజైన్ తిరగేస్తున్నాడు.

అమ్మాయి, వాళ్లమ్మా పక్కపక్క ఛానెల్స్‌లో వస్తున్న సీరియళ్ల కోసం తగువులాడుకుంటున్నారు. అమ్మాయి పక్కన ఏదో క్లాసు పుస్తకం బోర్లించి ఉంది. వాళ్లమ్మ ముందు కత్తిపీటా, సగం తరిగిన కూరా ఉన్నాయి.

పాపం మధ్యలో నేనొచ్చాను కదాని ఇల్లాలు లేచి నీళ్లందించింది. ఇదే సందని అమ్మాయి ఛానెల్ మార్చేసింది. అబ్బాయి ఒక్కసారి వెనక్కి తిరిగి నాకేసి చూసి పక్క పేజీ తిప్పాడు. కాస్సేపట్లోనే ఏ సీరియల్ మంచిదనే విషయం మీద తల్లీకూతుళ్ల మధ్య చర్చ మొదలైంది.

నాకు మాత్రం నా చిన్నతనం గుర్తొచ్చింది. నాన్నగారు ఇంటికొచ్చేసరికి అమ్మ చేసే హడావుడి, అల్లరి చేస్తే నాన్నతో చెప్తా అనడం, "ఏరా? ఏవఘోరిస్తున్నావ్?" అంటే భయపడుతూ రెండు గుటకలు మింగి, 'గుణనిధి పాఠం' అని బదులిస్తే, "ఎప్పుడూ తెనుగేనేవిటి? ఆ లెక్కలూ, సైన్సూ కూడా తగులడు. మార్కులు తక్కువొస్తే చీరేస్తాను" అంటూ నాన్న స్నానానికెళ్లడం" తలుచుకుంటే 'అటువంటి సందర్భం ఒక్కటీ రాదేమబ్బా మా ఇంట్లో' అనిపిస్తుంది నాకు.

"ఏంవాయ్! చదువైపోయిందా?" అన్నాను మా వాణ్ని భయపెట్టేద్దామన్న సర్దా కొద్దీ.

ఒక్కసారి వాడు నాకేసి తిరిగి చూసి, "బోరు కొడుతోంది. రెస్టు" అంటూ మళ్లీ పత్రిక పనిలో పడ్డాడు.

"వాడికి మీరేం చెప్పనక్కర్లా. రాత్రి రెండూ మూడింటి దాకా చదూతున్నాడీ మధ్య" అంటూ కూరగిన్నె తీసుకుని లోపలికి వెళ్లిపోయింది ఇల్లాలు.

'మరి నీ సంగతేంటమ్మాయ్?' అనడుగుతాననుకుందో ఏమో చప్పున ఏదో న్యూస్ ఛానెల్ మార్చేసి, పక్కగదిలోకి వెళ్లిపోయింది అమ్మాయి.

టీవీలో చర్చా కార్యక్రమం వస్తోంది. ఎక్కడో ఏదో హత్య జరిగింది. ఆ హత్యా నేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సంఘటన జరిగి వారం రోజులు కావస్తోంది. ఆ టీవీ వాళ్లు మాత్రం "ఈ విషయం జనాలెవళ్లూ మర్చిపోవడానికి వీల్లేదు" అని గట్టిగా తీర్మానించుకున్నారు కాబోలు. ఇన్ని రోజులుగా అదే విషయం తిప్పితిప్పి చెప్పడం ఓ పనిగా పెట్టుకున్నారు.

అందులో భాగంగా ఇవాల్టి చర్చా కార్యక్రమం. టక్కున టీవీ ఆఫ్ చేశాను. "పోనీ సీరియల్ పెట్టరాదూ" అంది ఇల్లాలు వంటింట్లోంచి.

"ఎందుకు? ఏడుపు రావాలంటే కూరలోకి ఉల్లిపాయలు తరుగు. రుచికి రుచి. పనికి పని" అంటూ రిమోట్ నా చేతిలోంచి లాక్కున్నాడు సుపుత్రుడు.

ఆన్సర్లన్నీ వాళ్లే చెప్పేసి మనకి మాత్రం బోల్డన్ని ప్రైజులిచ్చేసే క్విజ్ ప్రోగ్రాం కాస్సేపు చూసి "డర్టీ తెలుగు ఛానెల్స్" అనుకుంటూ ఇంగ్లీషుదేదో పెట్టేసి చూస్తున్నారు.

పది గంటలయ్యేసరికి ఆ రూం వదిలి బెడ్రూంలోకి వచ్చిపడితే నాకు మనసు ప్రశాంతంగా ఉంటుంది. కాస్సేపు ఏదో ఒక పుస్తకం చదూకుంటూ నిద్దరోతాను. ఈ రోజు మాత్రం నాకు నిద్దర రావడం లేదు. పార్కులో యువజంట. బస్సులో కుర్రాళ్లు. ఇంట్లో పిల్లలు. వీళ్ల గురించి ఆలోచిస్తుంటే మతి పోతోంది.

కాలం మారిపోయింది. కచ్చితంగా మునుపటి రోజులే నయం.నిద్దరపట్టక చాలాసేపు అటూఇటూ దొర్లాను. కాళ్లు కడుక్కుని వచ్చి పడుకుంటే హాయిగా నిద్రపడుతుందని బాత్రూంలోకి వెళ్లి వస్తుంటే హాలులో ఏవో కేకలు వినబడుతున్నాయి.

ఏవిటా అని వెళ్లి చూసేసరికి హాలులో టీవీ మోగుతోంది. ఎవరో పాశ్చాత్య సుందరి అమాంతంగా ఒళ్లు విరిచేసుకుంటూ, పిచ్చి కేకలు వేస్తూ కసరత్తులు చేస్తోంది. టేబుల్ లాంపు వెలిగించుకుని సీరియస్‌గా ఏదో చదువుకుంటున్నాడు సుపుత్రుడు. ఏవిటా అని చూస్తే క్లాసు పుస్తకమే. కంగారేమీ లేదు. ఈ సంగతి నాకేమీ అంతు పట్టలేదు. మొత్తానికెలాగోలాగా తెల్లవారింది.

మర్నాడు ఆఫీసు నుంచి వస్తూ మా సుజాతతో చెప్పాను."మావాడూ అంతే. పాటలు లేకపోతే ఒక్క అక్షరం కూడా మెదడు కెక్కదంటాడు"

"మరీ అలాంటి పాటలా? పిచ్చిగోలా...పిచ్చి డాన్సు

# ముందుచూపు

తెల్లవారుఝాము అయిదు గంటలు. అప్పుడే ట్రెయిన్ దిగిన కేశవరావు, అతని కూతురు అపర్ణ స్టేషన్ బయటికొచ్చారు. ఒక్కసారిగా చలిగాలి రివ్వున తగిలింది. మంచు దట్టంగా ఉండటంతో హోర్డింగ్‌ల మీద అక్షరాలు కనబడటం లేదు. అప్పటికే నలుగురైదుగురు "సార్...రిక్షా కావాలా సార్..." అంటూ వెంట బడ్డారు. ఇద్దరు "ఆటోసార్..ఆటో" అన్నారు. ఓ పది గజాలు ఏమీ మాట్లాడకుండా నడిచిన కేశవరావు, తనని ఇంకా వెంబడిస్తున్న ఇద్దరినీ ఉద్దేశించి- "ఫలానా కాలేజీకి...ఎంత ఇమ్మంటావ్" అన్నాడు.

"పదిహేను రూపాయలు...రండిసార్" అన్నారు ఇద్దరూ.

"పదిహేనెందుకయ్యా! పది ఇస్తాను" బింకంగా అన్నాడు కేశవరావు. ఆ రిక్షావాళ్లల్లో ఒకతను మాట్లాడకుండా వెళ్లిపోయాడు. రెండో వాడు.."పన్నెండు ఇప్పించండి..సార్" అన్నాడు. "కుదరదయ్యా...వస్తే రా..లేకపోతే లేదు.." అంటూ అడుగు ముందుకి వెయ్యబోయాడు. "సరే...రండిసార్..." అంటూ సూట్‌కేస్ తీసుకున్నాడు వాడు. తప్పదు మరి... రాత్రి అన్నం తినడానికి డబ్బులు లేక టిఫినే చేశాడు. ఇప్పుడు ఈ బండికి పాసింజర్స్ దొరక్కపోతే ఎనిమిదింటి దాకా మళ్లీ బండి లేదు. వచ్చినా...అప్పుడూ పాసింజర్స్ దొరక్కపోతే.. అప్పటి దాకా ఆగేట్టు లేదు ఈ ఆకలి...అందుకే వచ్చిన బేరాన్ని ఒప్పేసుకున్నాడు.

పావుగంటకి కూడా కాలేజీ రాకపోయేసరికి "దూరం చాలా ఉన్నట్టుంది డాడీ..." అంది అపర్ణ.

"అవును...కనీసం ఐదు కిలోమీటర్లుంది...చవగ్గానే వచ్చాడు" మెల్లగా స్వరం తగ్గించి అన్నాడు కేశవరావు.

"అదేంటి డాడీ?" కొంచెం బాధగా అంది. ఇది ఒక రకంగా శ్రమదోపిడీయే అనిపించి ఏదోలా ఉంది మనసు. 'ఎంతో మనుషులు కొన్ని విషయాల్లో ఆలోచన అనేది లేకుండా ఖర్చు చేస్తారు గానీ...కొన్నింటిలో ఎంత ఇదిగా ఉంటారో' అనుకుంది.

"అవునమ్మా...మన తెలివితేటలు అలాంటప్పుడే ఉపయోగించాలి. జనం ఎక్కువ లేరు. వాడికి కిరాయి అవసరం. చచ్చినట్టు మనం చెప్పిన రేటుకి వస్తారు. డిమాండ్-సప్లయ్ సూత్రం అమ్మా...నువ్వు చదువుకున్నావు కదా!" మెల్లగా...గర్వం తొణికిసలాడుతుండగా అన్నాడు.

★ ★ ★

అప్పటికే అడ్మిషన్ కౌంటర్ దగ్గర క్యూ ఏర్పడింది. అపర్ణతో సహా వెళ్లి క్యూలో నుంచున్నాడు. తొమ్మిదింటికి ప్రిన్సిపాల్ ఇంటర్వ్యూ దొరికింది.

"సార్...మా అమ్మాయిని ఇంటెన్సివ్ బేచ్‌లోకి తీసుకోండి ప్లీజ్" అన్నాడు.

"నో...నో...కుదరదండీ..ఓన్లీ ట్వంటీ సీట్స్..ఆల్‌రెడీ ఫిల్డ్ అప్.." అన్నాడు ప్రిన్సిపాల్.

"ప్లీజ్ సార్..తప్పదు సార్..చాలా దూరం నుంచి వచ్చాం సార్..పాతికవేలు కాకపోతే నలభై వేలు తీసుకోండి" బ్రతిమలాడుతున్నాడు.

సడెన్‌గా అంది అపర్ణ-"డాడీ...ఒక్కసారి బయటకు రండి"

ఆశ్చర్యంగా కూతురి వంక చూశాడు కేశవరావు.

"అర్జెంట్ డాడీ" అంది.

"ఎక్స్‌క్యూజ్‌మీ సార్...ఒన్ మినిట్" అని ప్రిన్సిపాల్‌కేసి చూసి... బయటకు నడిచాడు.

బయటికొచ్చాక-"డాడీ...నేను ఈ కాలేజీలో చేరను"

"అదేంటమ్మా?"

"అసలు ఎం.బి.బి.ఎస్. చదవటానికే ప్రయత్నించను"

"ఆ..."

"అవును డాడీ...కోచింగ్‌కే ఇంత ఖర్చు చేసి... సీటు వస్తే మరిన్ని లక్షలు ఖర్చు చేస్తావు. అప్పటికి నేను కేవలం మెడికల్ గ్రాడ్యుయేట్‌ని అవుతాను. పీజీ చేసిన డాక్టర్లు వీధికొకరు. కార్పొరేట్ హాస్పిటల్స్ ఊరికొకటి ఉన్నాయి ఇప్పటికే! నా చదువు అయ్యేసరికి ఎంత కాంపిటీషన్ ఉంటుందంటే...నేను పీజీ.. ప్లస్ స్పెషలైజేషన్ చెయ్యలేకపోతే ఉదయం మనం చూసిన రిక్షావాడిలా అయిపోతాను. ఆ రెండూ చెయ్యాలంటే నువ్వు ఆర్థికంగా ఎంత నలిగిపోతావో ఊహించగలను."

ఒక్క క్షణం ఆగింది...తెల్లబోయిన కేశవరావుతో- "సారీ డాడీ...కూతుర్ని డాక్టర్‌గా చూడాలన్న మీ ఆశయం నెరవేర్చలేనేమో కానీ...నాకిష్టమైన సబ్జెక్టులో...బాగా చదివి...డాక్టరేట్ సంపాదిస్తాను. కానీ 'డిమాండ్' బాగా ఉండే ఫీల్డ్‌లోనే...నన్ను నమ్మండి."

పన్నెటి కన్నీటిపొర.. చేతులు పట్టుకుంది. తను ఎకనామిక్స్‌ని అయిదు రూపాయల దోపిడీకి ఉపయోగించుకుంటే అపర్ణ జీవితాన్నే తీర్చిదిద్దుకోవటానికి అన్వయించుకోవటం కేశవరావుకి ఆశ్చర్యాన్నీ...ఆనందాన్నీ కలిగించింది.

**-బి.వి.పద్మరాజు (విజయవాడ)**

లూను."

"లేకపోతే త్యాగరాజ కీర్తనలు వినమంటావా?"

"అవి కాకపోతే కాస్తంత మంచి పాటలన్నా వినొచ్చు కదా! ఆ పిచ్చిగోల మధ్యలో ఏం తోస్తుందే బాబూ!"

"ఏదో వాళ్లలవాట్లు వాళ్లవి"

"నువ్వెన్నన్నా చెప్పు. మునుపటి రోజులే నయం."

"అప్పుడు మనం విన్న పాటలన్నీ మన పెద్దాళ్లు తిట్టలేదేంటి?"

"వాళ్లు తిట్టినా ఎంత కమ్మటి పాటలవి!"

"అప్పుడు మన టేస్టు మన పెద్దాళ్లకి నచ్చలేదు. ఇప్పుడు మన పిల్లల టేస్టులు మనకి నచ్చటం లేదు అంతే!"

"ఏం కాదు. అప్పుడు పాటలు వినడానికీ బాగుండేవి. మళ్లీ పాడుకోడానికీ బాగుండేవి. ఇప్పుడు పాటల్లో ఒక్క ముక్కా అర్థం కావట్లేదు"

"పోనీ పాటల గురించొదిలెయ్! మన పెద్దాళ్లు మనల్నెంత క్రమశిక్షణతో పెంచారని? ఎంత బుద్ధిగా ఉండేవాళ్లం! ఇప్పుడు పిల్లలకి భయమూ భక్తీ రెండూ లేవు."

"వెధవ్వేషాలేస్తే నాన్న వీపు చీరేస్తాడనే భయమే క్రమశిక్షణ? కొడుకు బుద్ధిమంతుడుతనం నాన్న పెరట్లోకి వచ్చేవరకే"

"ఏం కాదు. నాన్నంటే భయపడి చచ్చేవాళ్లం. నాన్నకి తెలీకుండా ఎప్పుడైనా ఒక్కమారైనా సినిమాకి పోవాలంటే గుండెలు దడదడలాడేవి"

"అప్పుడు టౌన్‌కు పోతేగానీ సినిమాకి దిక్కు లేదు. ఇప్పుడు టీవీ పెట్టుకుంటే రోజూ వంద సినిమాలు"

"అంటే ఏంటే నీ ధోరణి. మనమంతా బుద్ధిగా ఉండలేదంటావా?"

"అవకాశం లేక. నువ్వొట్టి రౌడీ వెధవ్వి కాకపోయేవాడివా?" నేనేదో పిల్లల గురించి చెపుతుంటే ఇది నన్ను ఏకిపారేస్తోంది. నాకేం చెప్పాలో తెలీలేదు.

"ఏం కాదు"

"ఎందుకని కాదు?"

"నేను ఒక పద్ధతిగా పెరగబట్టే ఇవాళ ఇంత సుఖంగా ఉన్నాను"

"అంటే"

"అంటే ఏముంటుంది చెప్పుకోవడానికి ఎవడి జీవితంలోనైనా ఉన్నవే చెప్పటం మొదలెట్టాను"

"మంచి ఉద్యోగం, పెళ్లాం, పిల్లలు, ఇల్లు, వాకిలి."

"బోడి. ఈమాత్రం ఎవడేనా చేస్తాడు."

"ఏం కాదు"

"పోన్లే."

మా సుజాత ఏదో ఒక వాత పెట్టకుండా 'పోన్లే' అనేసిందంటే నాకాశ్చర్యం వేసింది. గెలుపెవరిదో తేలలేదు. అందుకే సంభాషణ ఇంకా సాగదీశాను.

"ఈ కాలం పిల్లలు ఏమైతారో అనే నాకు దిగులుగా ఉంది. ఏమైనా మునుపటి రోజులే మెరుగు"

"అంటే నీ చిన్నప్పటి రోజులా?"

"అవును. ఆ మాటకొస్తే మా నాన్న రోజులు ఇంకా మెరుగు. ఇంకా ఇంకా వెనక్కి వెళ్లితే ఇంకెంతో మెరుగు. వాళ్లెంతో హాయిగా ఉన్నారు. వాళ్లకింత బాధుండేదా తమ పిల్లల గురించి? మనకే ఈ కష్టాలన్నీను"

"మీలాగే మన ముందువాళ్లంతా సుఖంగా ఉండేవారని అనుకునే వాళ్ల గురించి ఒకాయన చెప్పాడులే"

"ఎవరూ?"

"గురజాడ 'మీ పేరేమిటి?' కథలో"

"ఏం చెప్పాడు?"

"ఆ పీనుగులూ మనలాగే ఏడుస్తూ ఉండేవారు"

**-నేతి సూర్యనారాయణశర్మ**
**(హైదరాబాద్)**